## మేడే పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడుల రద్దు కై పోరాడుదాం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ టి పి సి. సోలార్ ప్లాంట్ వద్ద "140వ.మేడే" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఐఎఫ్టియు ప్రచురించిన ఈ వాల్ పోస్టర్లను టవర్స్ వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ కార్మిక సంఘం కార్యదర్శి చిలుక శంకర్లి మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 8.గంటల పని దినం కై కార్మికులు నిరసనలు,ఆందోళనలు చేపట్టారు. పెట్టుబడిదారీ వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు. అనేకమంది నాయకులను ఉరితీసారని కేసులు పెట్టారని తీవ్ర అణచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ అన్నారు. ఈ కార్మికుల బలిదానాలు,రక్త తర్పణల తో మేడే చరిత్ర నిలిచిపోయిందన్నారు. నాటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటూ చికాగో కార్మిక వర్గానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో భారత కార్మిక వర్గం 8 గంటల పని దినం, కార్మిక ప్రయోజనాలు సౌకర్యాలు మరియు కనీస వేతనాలు హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు హక్కులు మరియు సౌకర్యాలను కేంద్ర లోని బీ జే పి ప్రభుత్వం తొలగించే కుట్రలకు ఒడిగడుతు ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 12 గంటల పని విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మే డే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా సమరశీల ఉద్యమాలు కొనసాగించాలనీ తెలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా నాయకులు ఆర్ రాయమల్లు, ఎండి సాదిక్, ఎం రమేష్ , జే కుమార్ స్వామి ,జి తిరుపతి, సిహెచ్ శ్రీనివాస్, జే సాయికుమార్, కే సురేష్ ,పల్లె రమేష్, జి వెంకటేష్ లతో పాటు 50 నంది కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా స్థానిక తబిత ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సమాజంలోని నిరుపేదలు, అనాథల పట్ల సేవా భావంతో ముందుకు రావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సంధ్యారాణి పేర్కొన్నారు. బిజెపి ఎల్లప్పుడూ ప్రజా సేవకు కట్టుబడి ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు తడగొండ నరసన్న, గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్, బోడకుంటి సుభాష్, పరకాల మురళి గౌడ్, బియ్యాల మహేందర్, చిలువేరు కుమార్, సింగారం శ్రీకాంత్, సునాని లలిత్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వాహన డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన ఎం. శిరీష

- -సర్టిఫికేట్ అందజేసిన జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ఏప్రిల్ 27/అక్షరం న్యూస్ -:

మందమర్రి ఏరియాలో జనరల్ అసిస్టెంట్గా కాసీపేట 2 లో విధులు నిర్వహిస్తున్న ఎం.శిరీష రాజన్న సిరిసిల్లలోని 'తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్' లో నిర్వహించిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. 30 రోజుల పాటు సాగిన ఈ ప్రత్యేక శిక్షణా కాలంలో ఆమె భారీ వాహనాల నిర్వహణ మరియు సురక్షిత డ్రైవింగ్ మెళకువలను నేర్చుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ తన కార్యాలయంలో సోమవారం ఏ.ఐ.టి.యూ.సి గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి శిరీషకు కోర్సు పూర్తి చేసినట్లు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీ.ఎం మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు నిత్యం చేసే పనులకే పరిమితం కాకుండా ఇలాంటి సాంకేతిక మరియు నైపుణ్యంతో కూడిన రంగాల్లో శిక్షణ పొందడం అభినందనీయమని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అశోక్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, జి.ఎం ఆఫీస్ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గీతిక, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఏరియా ఉన్నతాధికారులు శిరీషను అభినందించారు.

# శవంతోనే నిరీక్షణ... స్వచ్ఛత కోసం గ్రామస్థుల తపన





### అడవిని తలపించిన ఆకెనపల్లి శ్మశానవాటిక నిర్లక్ష్యానికి నిదర్శనం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అనేక మండలాలు గ్రామాల్లో స్మశాన వాటిక ల పరిస్థితి దుర్భరంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ఈ స్మశాన వాటికలు ఎప్పుడో గాని అవసరం రాకపోవడంతో పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడిచే ఈ స్మశాన వాటికలు ఎప్పటికప్పుడు తుప్పలు పొదలు తొలగిస్తూ శుభ్రంగా చేసుకోవాల్సిన అవసరం ఉండగా ఎవరు పట్టించుకోవడం లేదు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలోని శ్మశానవాటిక దుస్థితి, స్థానిక పాలనలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తూనే, గ్రామస్థుల బాధ్యతాభావాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా శ్మశానవాటిక అడవిని తలపించే స్థితికి చేరుకోగా, మరోవైపు గ్రామస్థులు మానవత్వాన్ని నిలబెట్టేలా స్వచ్ఛందంగా ముందుకు రావడం గమనార్హం.గ్రామ పంచాయతీ పరిధిలో ఉండాల్సిన శ్మశానవాటిక పర్యవేక్షణ పూర్తిగా విస్మరించబడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విస్తరించి, అంత్యక్రియలు నిర్వహించేందుకు కనీస సదుపాయాలు కూడా లేకపోవడం స్థానిక ప్రజల ఆవేదనకు కారణమైంది. ప్రభుత్వం కేటాయించిన యంత్ర సామగ్రి కూడా వినియోగంలో లేకపోవడం, నిర్వహణలో వ్యవస్థాపిత లోపాలను సూచిస్తోంది.ఏప్రిల్ 26న జరిగిన సంఘటన పరిస్థితి తీవ్రతను స్పష్టంగా చూపించింది. ఒక మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు, అక్కడి దుస్థితిని చూసి ఆవేదనకు గురయ్యారు. పరిస్థితి అంత తీవ్రంగా ఉండటంతో, మాజీ సర్పంచ్ మేరుగు పోచయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు స్వయంగా శ్రమదానం చేపట్టి, దాదాపు రెండు గంటల పాటు శుభ్రపరిచారు.ఇక్కడ ప్రశ్న తలెత్తుతోంది---ప్రజలు చేయాల్సిన పనిని అధికారులు ఎందుకు చేయలేకపోయారు?తాత్కాలిక పరిష్కారం... శాశ్వత సమస్యగ్రామస్థుల శ్రమతో ఆ రోజు అంత్యక్రియలు సజావుగా పూర్తయినా, ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. శ్మశానవాటిక నిర్వహణకు స్థిరమైన ప్రణాళిక లేకపోతే, ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతమవుతాయని స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలు ప్రతి సారి ఇలాగే ముందుకు రావడం సాధ్యంకాదు.

బాధ్యత ఎవరికి? సమాధానం అవసరంఈ ఘటన నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ బాధ్యతలను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల ప్రాథమిక అవసరాల్లో భాగమైన శ్మశానవాటికను నిర్లక్ష్యం చేయడం, పరిపాలనా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.అదే సమయంలో, గ్రామస్థులు చూపిన సేవా స్ఫూర్తి, సామూహిక చైతన్యం అభినందనీయం.

# అందరం సమిష్టిగా పనిచేస్తేనే గ్రామం అభివృద్ధి అవుతుంది





### పలు అభివృద్ధి కార్యక్రమంలో సర్పంచ్ సతీష్

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 27

(అక్షరం న్యూస్) పాలకవర్గం గ్రామ ప్రజలు అందరూ సమిష్టిగా పని చేస్తేనే గ్రామం అభివృద్ధి వైపుకు పరుగులు తీస్తుందని గ్రామంలో ఎక్కడ సమస్య ఉన్న తెలుసుకొని సమస్య పరిష్కరించడమే తమ లక్ష్యం అని సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ అన్నారు సందర్భంగా ఓదెల గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ ఏ వార్డుకు ఏ సమస్య ఉన్న తప్పకుండా దాన్ని పరిష్కరించడమే తమ లక్ష్యం అని అన్నారు ఈరోజు గ్రామంలో జనరల్ ఫండ్ మరియు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని 38 లక్షల నిధులు వివిధ అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. అని అన్నారు గ్రామంలో రోడ్లు డ్రైన్లు గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ కాంపౌండ్ వాల్,. గ్రామ ప ం చా య ్ ు తీ లో మరుగుదొడ్డి నిర్మాణం చేయడం జరిగింది. అని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం పనిచేయడం జరుగుతుంది అని సర్పంచ్ సతీష్ అన్నారు రానున్న రోజుల్లో ఇంకా చాలా కార్యక్రమాలు చేపడతామని స్థానిక శాసన సభ్యుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ వార్డ్ సభ్యులు దూలం సదానందం,గొర్ల శ్రీనివాస్, కొంద్ర లక్ష్మణ్,అప్పని తిరుపతి,చింతం తిరుపతి,ముద్దసాని కిరణ్,తోట ఉమా మహేశ్వరి మరియు గోపతి ప్రవీణ్,చింతం స్వామి, పెండం ఓదెలు, గోపతి సదానందం, కొమరయ్య, గాడిచర్ల రాయమల్లు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ -:

తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో ఆదివారం జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మంచిర్యాల జిల్లా విద్యార్థులు పలు విభాగాలో పాల్గొని పతకాలు సాధించినట్లు మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్ సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. క్యాడెట్ బాయ్స్ అండర్ 61కేజీ ఫైటింగ్ విభాగంలో మోక్షిత్ బంగారు పతకం, అండర్ 41కేజీ ఫైటింగ్ విభాగంలో శ్రీవాస్తవ కాంస్య పతకం, జెస్విత్ కాంస్య పతకం అలాగే అండర్ 36 కేజీ ఫైటింగ్ విభాగంలో దేవర్శిస్ కాంస్య పతకం, సబ్ జూనియర్ బాయ్స్ అండర్ 35 కేజీ ఫైటింగ్ విభాగంలో దీమన్ సిల్వర్ పతకం మరియు సబ్ జూనియర్ బాలికల విభాగం అండర్ 36 కేజీ ఫైటింగ్ విభాగంలో విజ్ఞ శ్రీ సిల్వర్ పతకం మరియు క్యాడెట్ బాలికల విభాగం అండర్ 33కేజీ ఫైటింగ్ విభాగంలో ఆరాధ్య కాంస్య పతకం, అండర్ 36 కేజీ ఫైటింగ్ విభాగంలో హ్రీధ్య కాంస్య పతకం మరియు క్యాడెట్ బాలికల విభాగం అండర్ 41కేజీ ఫిమేల్ ఫైటింగ్ విభాగంలో అవంతిక కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు అక్కల రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మెయిన్, రంజిత్ లు పాల్గొన్నారు.

## వీర్లపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వీర్లపల్లి పరిధిలోని 21వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ కొక్కిరాల రమాదేవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు కథలు, ఆటలు, పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం చిన్నపిల్లల్లో విద్యాపై ఆసక్తిని పెంపొందించడం, వారి జీవితంలో మొదటి అడుగులను ఆనందంగా ప్రారంభించేందుకు ప్రోత్సహించడం అని నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ మంచి అలవాట్లు అలవరచాలని, బాల్యం నుంచే విద్య ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు.ప్రాథమిక విద్యను పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసి వారి ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం, సంస్కారం, విద్యారంభం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మాట్లాడుతూ, చిన్నారుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆయా రాజేశ్వరి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చేనేత విగ్రహం రోడ్డు మధ్యలో ఏర్పాటుకు మున్సిపల్ పాలకవర్గం కి చొప్పదండి పట్టణ పద్మశాలి కుల బాంధవులు వినతిపత్రం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

పట్టణ, యువజన సంఘం అద్యక్షులు పచ్చునూరి తిరుపతి,అనుమల్ల సత్యం గార్ల అద్వర్యంలో చొప్పదండి పట్టణంలో డివైడర్ రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ప్రస్తుతం ఉన్న చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలోకి మార్చుటకు మున్సిపాలిటి చైర్మన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమండ్ల మానస-గంగయ్య,అన్ని వార్డుల కౌన్సిలర్స్ ను కలిశారు .ఈ సందర్బంగా వారు సానుకూలంగా స్పందించారు. మున్సిపాలిటి పాలకవర్గం సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని మున్సిపాలిటి పాలకవర్గం సభ్యులు చెప్పారు.ఇట్టి విషయంపై సంతృప్తికరంగ చొరవ తీసుకుంటున్న మున్సిపాలిటి పాలకవర్గం సభ్యులను పద్మశాలి సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం పాలకవర్గ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు మునిసిపల్ కమిషనర్ మనోహర్ కు వినపతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో 2001 నుండి తెలంగాణ ఉద్యమం నడిపినమాని తెలిపారు. ఉద్యమంలో నిరసన కార్యక్రమాలు, సకలజనుల సమ్మెలు, నిరాహార దీక్షలు, వంటావార్పులు, ధర్నాలు రాస్తారోకోలు, అన్ని కుల సంఘాలు, అన్ని ఉద్యోగ సంఘాల మద్దతులో ర్యాలీలు నిర్వహించామాని తెలిపారు. అన్ని సంఘాల మద్దతు తో చొప్పదండి పట్టణంలో ఉన్న చౌరస్తాను తెలంగాణ చౌరస్తాగా 2001 లో నామకరణం చేశారని పేర్కొన్నారు. తెంలంగాణ ఉద్యమ కాలంలో కిలకంగా మారిన తెలంగాగణ చౌరస్తా లో రోడ్డు విస్తరణ పనులలో బాగంగా రోడ్డు మద్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, నాయకులు, ప్రజాసుఘాలు, ఉద్యోగ సంఘాలు ప్రజలు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొత్త సుమలత- గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ అజ్జు, నాయకులు నల్లమాచు రామకృష్ణ, లోక రాజేశ్వర్ రెడ్డి, సిపెల్లి గంగయ్య, మంద నరసయ్య, కొత్తూరు నరేష్, వడ్లకొండ శ్రీనివాస్, పెద్దెల్లి అనిల్, బైర కనకయ్య, నరేష్ రావణ్, సిలివేరి అశోక్, రాజు, కొండిల్ల శంకర్, పొన్నం గౌరయ్య, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం చొప్పదండి నియోజకవర్గం లోని తెలంగాణ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ సాధించేంతవరకు ఉవ్వెత్తున ఉద్యమాన్ని కొనసాగించి, ఢిల్లీ మెడలు వంచి చావు దాకా పోయి తెలంగాణను తీసుకువచ్చిన వచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, నాయకులు కొత్త గంగారెడ్డి,ఇప్పనపల్లి సాంబయ్య, నాలుమాచు రామకృష్ణ, మాడూరి శ్రీనివాస్, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎండి అజ్జు, కొత్తూరి నరేష్, నరేష్ రావణ్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మన వేణు అశోక్, రోడ్డ రాజు, మంద నరసయ్య, శంకర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి





- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్.
- గాంధీభవన్ లో సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్షా సమావేశం.

**పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.**

హైదరాబాద్ / ఏప్రిల్ 27 / అక్షరం న్యూస్ -:

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనీ క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని టి పీ సి సి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గౌడ్ తెలిపారు.

సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జిల్లా అధ్యక్షులతో సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు పన్నాగం పన్నుతోందని, అడ్డదారుల్లో ఓట్లను తొలగించేందుకు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) నియామకం, పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం బీఎల్ ఏ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.




## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక: భరోసా కేంద్రంపై అవగాహన సదస్సు




చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ )

సోమవారం రోజున మన గ్రామంలో మహిళలు మరియు బాలికల రక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న 'భరోసా' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో భరోసా టీం సభ్యులు పాల్గొని, ఆపదలో ఉన్న మహిళలకు, పిల్లలకు ఈ కేంద్రం ద్వారా అందే సేవలను వివరించారు. హింసకు గురైన వారికి తక్షణ సహాయం, న్యాయ సలహాలు మరియు కౌన్సెలింగ్ ఎలా పొందవచ్చో తెలియజేశారు.?లక్ష్యం: సురక్షితమైన సమాజం - మహిళా భద్రత,?నిర్వహణ,జిల్లా పోలీస్ కార్యాలయం, కరీంనగర్ జిల్లా.భరోసా కేంద్రం సేవలపై మహిళలకు అవగాహన?ప్రతినిధి, కరీంనగర్ జిల్లా:మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'భరోసా' కేంద్రం సేవలపై జిల్లా పోలీస్ యంత్రాంగం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భరోసా టీం సభ్యులు మహిళలతో సమావేశమయ్యారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న మహిళలకు ఒకే చోట వైద్యం, న్యాయ సహాయం, మరియు పోలీస్ సేవలు అందించడమే భరోసా కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వేధింపులకు గురైనా లేదా ఏదైనా ఆపద కలిగినా భయం వీడి భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారుఈ కార్యక్రమం లో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ కార్యదర్శి గంగజామున వార్డ్ సభ్యులు కొత్తూరి లావణ్య పల్లపు కుమార్ . ఇరుగురాల చంద్రయ్య భరోసా కోఆర్డినేటర్ జీ.సింధు సభ్యులు ఎమ్.తేజ లీగల్ సపోర్టర్ జె.కళ్యాణి, ఎస్.సౌమ్య ఏఎన్ఎమ్ . తిరుమల, గ్రామ ప్రజలు,ఎడవెల్లి రాజారామ్,బంధారపు మధు అఖిల్ అజయ్ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 27: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు మండలంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రానున్నది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్, రాజీవ్, అశోక్, జనగామ వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, ఉప సర్పంచ్ లు ఎడ్ల బాలరాజు,యాకయ్య, ముప్పిడి శ్రీనివాస్, దుబ్బాక హరీష్, ముక్క పరు శరాములు, నాగరాజు, సురేష్, పెద్దగోని రాజు, యాదగిరి, నూనె రాజు, ముప్పిడి సాంబ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గబ్బెటలో నేటి నుంచి గ్రామ దేవతల ఉత్సవాలు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 27: గబ్బెటలో ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు గ్రామ దేవతల ఉత్సవాలు జరుగనున్నట్లు సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ తెలిపారు. 28న (మంగళవారం) గ్రామం చుట్టూ నవధాన్యాలతో పొత్తి పోయుట. గ్రామ దిగ్బంధన కార్యక్రమాలు 29న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దజస్థంభప్రతిష్టాపన, శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం, బొడ్రాయి బోనాలు, 30న ( గురువారం) కాటమయ్య, పెద్దమ్మ, పోచమ్మ, మారెమ్మ, ఎల్లమ్మ, పోతరాజు, దుర్గామాతా బోనాలు ఉంటాయని, మే 1న (శుక్రవారం) విందు కార్యక్రమంతో గ్రామ దేవతల ఉత్సవాలు ముగుస్తాయని సర్పంచ్ తెలిపారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

- బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన తోరణాలు, ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలి
- ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించిన న్యాయవాది : మారపాక రమేష్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్ 27/అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఉన్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన రాజకీయ తోరణాలు, ఫ్లెక్సీలు తొలగించాలంటూ సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ను కలిసి న్యాయవాది మారపాక రమేష్ కుమార్ వినతి పత్రం సమర్పించారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులకు అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న అన్ని తోరణాలు, ఫ్లెక్సీలు తొలగించాలని , భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు కార్పొరేషన్ కమిషనర్ ద్వారా చట్టపరమైన నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. అలాగే, విగ్రహం పరిసర ప్రాంతంలో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలు ఏర్పాటు చేయరాదని స్పష్టమైన సూచనలు ఇవ్వబడ్డాయి. అనంతరం న్యాయవాది మారపాక రమేష్ కుమార్ మాట్లాడుతూ, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా వ్యక్తులు, రాజకీయ పార్టీలు లేదా ఫ్లెక్సీ షాప్ యజమానులు అంబేద్కర్ ను అవమానించే విధంగా విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు లేదా తోరణాలు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశన్న, చదలవాడ సూరి, కనకం సూరిబాబు, దూడపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే 500 జరిమానా





• ఖాళీ స్థలాలు కూడా శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత యజమానులదే... మేయర్ మహంకాళి స్వామి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటా ప్రచారం చేయాలని మహిళా సంఘాల సభ్యులను, మెప్మా ఆర్ పి లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు సందర్శనలో భాగంగా సోమవారం 48 వ డివిజన్ చంద్రబాబు కాలనీ , కెసిఆర్ కాలనీ , సాయి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పోరేటర్ రేణికుశీట్ల నిర్మల తిరుపతి తో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , నగర పాలక సంస్థ పాలక వర్గశీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని కోరారు. కాలువల్లో,రోడ్లపై చెత్త వేయడశీ వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు అనారోగ్యకర పరిస్థితులు నెలకొంటున్న విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. చెత్త బహిరంగ ప్రదేశాలలో వేస్తే రూ 500/- జరిమానా విధిస్తామని అదే పునరావృతమైతే సదరు ఇంటికి మున్సిపల్ సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను కూడా యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పొదలు పెరిగినా , నీళ్ళు నిలిచినా చట్ట రీత్యా సదరు స్థలాల యాజమనులపై చర్య తీసుకుంటామని అన్నారు . ఈ సంధర్భంగా ఒక చోట దారి మూసుకుపోయే విధంగా అడ్డంగా పెరిగిన పిచ్చి చెట్లు , పొదలు జె సి బి తో తొలగించి శుభ్రం చేశారు. మరో చోట స్థల ఆక్రమణలను కూడా తొలగించారు. ఇంటి బయటకు వచ్చి దారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కూడా నరికివేశారు. ఆపత్కాలం లో అంబులెన్స్ వచ్చే విధంగా రోడ్లు విశాలంగా ఉంచుకోవాలని స్థానికులకు మేయర్ అవగాహన కల్పించారు. కొమ్మలను తొలగించడం , నరికిన కొమ్మలను తరలించడానికి మేయర్ తాను స్వయంగా సహాయపడడం తో పాటు అధికారులను , ఇతర సిబ్బందిని కూడా భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దాసరి సాంబమూర్తి , టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎ ఇ రాశీజీ , వార్డ్ ఆఫీసర్ అజయ్ , వాటర్ సప్లయ్ ఇంచార్జ్ శశి , వర్క్ ఇన్స్పెక్టర్ గోపీ కృష్ణ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,సానిటరీ జవాన్ సంపత్ , మెప్మా ఆర్ పి లు , స్వచ్ఛ భారత్ మిషన్ ఎకో వారియర్స్ బృందం , తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఇల్లులు తిరుగుతూ మూడు ప్రక్రియలు పూర్తి చేయాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జనాభా లెక్కల స్వీయ గణన , స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన నమోదు చేయడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కూడా మెప్మా ఆర్ పి లు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా ఆర్ పి లు ఇంటింటికి తిరుగుతూ ఏక కాలంలో ఈ మూడు ప్రక్రియలను పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు.సిబ్బంది అందరూ తప్పనిసరిగా స్వీయ గణన విధానం ద్వారా జనాభా లెక్కల్లో తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులను ప్రోత్సహించాలని అన్నారు. రామగుండం నగరం రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ స్థానంలో నిలిచేందుకు ఎక్కువ సంఖ్యలో పౌరులు తమ ప్రతిస్పందన ఆన్ లైన్ లో నమోదు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.అలాగే ఓటరు జాబితా లో ఉన్న పేర్లలో ఎవరైనా మరణించినా , శాశ్వతంగా మారినా గుర్తించి వారి పేర్లను తొలగించడం,అర్హులైన పౌరులు జాబితాలో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులుగా పని చేస్తున్న మెప్మా ఆర్ పి లను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా )ఏప్రిల్ 27 అక్షరం న్యూస్ :

?తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చి, ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి (బి ర్ స్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గ్రామ శాఖ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గులాబీ జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక, వార్డు సభ్యులు కెక్కర్ల ఉష అశోక్, అల్లి రమేష్, పున్నం మణితేజ, కొప్పూరు సురేష్, ప్రధాన కార్యదర్శి సందవేన కుమార్, యువజన విభాగం అధ్యక్షులు మన్నాల రాహుల్ ,భోగి సతీష్ ,కెక్కర్ల మోహన్,పబ్బ మొగిలి, కేశవన మల్లేష్ ,ఇజ్జగిరి సంపత్, ముక్కర కుమార్, కండే కిష్టయ్య, తోగరు అఖిల్ వర్మ, డాక్టర్ రాజు, మండల నరేష్, గూడపు లక్ష్మారెడ్డి, నగునూరు శ్రీనివాస్, బూర్ల రాకేష్ లు పాల్గొన్నారు.

## తొర్నల్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

• హాజరైన వివిధ గ్రామాల రైతులు.

• ఆధునిక వ్యవసాయం, సమగ్ర పంటల నిర్వహణపై రైతులకు అవగాహన



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ :మనూర్ /ఏప్రిల్ 27/అక్షరం న్యూస్ :మనూర్ మం డలం తొర్నాల్ గ్రామంలోని రైతు వేదికలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కా ర్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి వ్యవసాయ పరిశోధనా కేంద్రం(బసంత్ పూర్) శాస్త్రవేత్తలు డా. విజయ్‌కుమార్,డా .విజయలక్ష్మి హాజరై, వివిధ పంటల సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక తలు సమగ్ర పంట నిర్వహణపైరైతులకుఅ వగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రా మాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని, త మ సమస్యలనుశాస్త్రవేత్తలతో చర్చించి సం దేహాలనునివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్ర మం వల్లఎల్గోయి, నద్దిగడ్డ హుక్రాణ ,కమ లాపూర్ తదితర గ్రామ రైతులకు ఎంతో ప్ర యోజనకరంగా నిలిచింది.ఈ కార్యక్రమం లో తొర్నల్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పా టిల్, మనూర్ మండల వ్యవసాయ అధికా రి మహేష్ చౌహాన్, వ్యవసాయ విస్తరణ అ ధికారి వెంకటేష్, మాగీ షుగర్ ఫ్యాక్టరీ సి బ్బందీ ప్రసాద్,శ్రీ రామ్ తదితరులు రైతు లు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

• మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ –:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక ఐ.టి.ఐ కళాశాలలో "బాలల భద్రత – మాదకద్రవ్యాల నిర్మూలన" అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) పర్స రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఐ పర్స రమేష్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, అటువంటి వారు మాదకద్రవ్యాల వంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలపై వివరించారు. ఆపద సమయంలో డయల్ 100 లేదా స్థానిక పోలీసుల సాయం ఎలా పొందాలో వివరించారు. ?ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై గోపతి నరేష్, కాసిపేట ఎస్సై ఆంజనేయులుతో పాటు కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్నల్ లో ఆంజనేయస్వామివిగ్రహప్రతిష్ట మహోత్సవాలు

•3 రోజులపాటు జరగనున్నకార్యక్రమాలు.

•హాజరు కానున్న శ్రీ త్రిదండి శ్రీమన్ నారా యణ రామానుజ చిన్న జీయర్ స్వామి.



సంగారెడ్డి జిల్లా /మనూర్ :ఏప్రిల్ 27/అక్షరంన్యూస్ : నారాయణఖేడ్ డివిజన్ మనూర్ మండల కేంద్రంలోని తొర్నల్ గ్రా మంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నేటి నుండి 30 వ తేదీవరకు (మూడు రోజులు పాటు) జర గనున్నాయని తొర్నాల్ హనుమాన్ మంది ర్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ త్రిదం డి శ్రీమన్ నారాయణ రామానుజ చిన్న జీ యర్ స్వామి,త్రిదండిసంపతకుమార రామ నుజ జీయర్ స్వామి తో పాటు త్రిదండి అ ష్టక్షరి బృందావన ంజీయర్ స్వామి హాజరు కానున్నారని వారి పర్యవేక్షణలోనే, దివ్య ఆజ్ఞానుసారంగా పంచరాత్ర ఆగముక్త విధా నమునునిర్వహించబడుతోందనితెలిపారు.ఈమహోత్సవానికిగ్రామస్తులతోపాటు పరి సర గ్రామాలకు చెందినభక్తులు పెద్ద సంఖ్య లో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కో రారు.

## గాంధీనగర్ వార్డు సమస్యలను పరిష్కరించాలి

-మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కు బిజెపి వినతి.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 27/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని 18 వ వార్డు గాంధీనగర్ – ఒర్రెగడ్డలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మందమర్రి పట్టణ బిజెపి అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ప్రధానంగా పట్టణంలోని కృష్ణ గార్డెన్స్ నుంచి ఒర్రెగడ్డ వరకు సీసీ రోడ్ నిర్మించాలని అలాగే అవసరం ఉన్న వార్డులలో నూతన రోడ్ లు వేయాలన్నారు. వారంలో రెండు సార్లు కాలువలను శుభ్రపరచాలని, పిచ్చి మొక్కల వలన పాముల ఇబ్బంది ఉందని వెంటనే వాటిని తొలగించాలనీ కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు డి.వి దీక్షితులు, మల్యాల రాజమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శనిగరపు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి సత్యం, నాయకులు మహేష్, శ్యామ్ సుందర్ లు పాల్గొన్నారు.

## మర్రిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో యువతకు టీ-షర్ట్స్ పంపిణీ చేసిన- ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 28

(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం గ్రామంలో లితెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాంతోలి మర్రిగూడెం లయన్ యూత్ క్లబ్ క్రికెట్ క్రీడాకారులకు స్వంత ఖర్చులతో టీ–షర్ట్స్ పంపిణీ చేసిన మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ ఈ సందర్బంగా మాట్లాడుతూ యువత చెడువ్యాసనాలకు బానిస కాకుండా మానసిక ఉల్లాసం కోసం క్రీడాల్లో పాల్గొనాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం దొర పులసం శివకుమార్, సువర్ణపాక సత్యనారాయణ, లయన్ క్లబ్ యూత్ అధ్యక్షులు పులసం వికాష్, మద్దెల రజింకాంత్, సువర్ణపాక సురేష్, సువర్ణపాక భరత్, పులసం రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609